REGD. NO. A. 18

ఒక ప్రతి 0-20 న. పై

శుక్రవారం 6-1-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 1

## ఎన్నికసంఘ సభ్యత్వం, కార్యవర్గ స్థానాలు

కేంద్ర ఎన్నికలసంఘం అయిదవ స్థానానికి చివరకు హైకమాండు అభ్యర్థి శ్రీ అతుల్యఘోష్ పోటీలేకుండానే ఎన్నికయ్యాడు. శ్రీ అల్లూరు సత్యనారాయణరాజు వుపసంహరించుకున్నారు. రాయపూర్‌లో నిల్చిపోయిన యీ ఎన్నిక భావనగర్‌లో జరిగింది. కాని యిచ్చటా యిరువురికి కావలసిన మూడింట రెండు వంతుల ఓట్లు రాలేదు. నాల్గవసారి ఎన్నికలో ఫలితం సామాన్య మెజారిటీతో తేల వలసి వుండినదికాని, శ్రీ అల్లూరి వుపసంహరించుకోవడంతో పోటీయే లేకుండ ఘోష్ ఎన్నికైనారు. మెజారిటీ లేకపోవడం, పోటీచేసి హైకమాండు అసంతృప్తికి గురికావలసిరావడం అల్లూరి ఉపసంహరణకు కారణాలుగా వుంటాయేమో!

కార్యవర్గం ఏడుస్థానాలకు పోటీచేసిన 12 మందిలో శ్రీమతి ఇందిరాగాంధీ, వై. బి. చవాన్, హరికృష్ణ మెహతాబ్, సాదిక్‌అలీ, జి. రాజగోపాలన్, దర్బరాసింగ్, రామ్‌సుభాగ్‌సింగ్‌గారలు ఎన్నుకోబడినారు.

రాష్ట్రప్రభుత్వమే ఒక పారిశ్రామిక విధానాన్ని నిర్దేశించి, ప్రభుత్వపరంగానే పెట్టుబడికి పూనుకోకపోతే

# మనరాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కలలోనిమాటే!

# భారీ విద్యుత్పరికరాల కర్మాగారంగూడా ఆంధ్రకు లేదా?

## ఆశాభంగం కల్గించిన శ్రీ శాస్త్రి హైదరాబాదు ఉపన్యాసం

(మా హైదరాబాదు విలేఖరి)

యూనియన్ పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి రాష్ట్ర రాజధానిలో గడిపిన 24 గంటలలో 9 సమావేశాలలో ప్రసంగించారు. వీటిలో రెండు మినహా మిగతా ఏడు, అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం ప్రారంభోత్సవంతో సహా, పరిశ్రమలకు సంబంధించినవే.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యసంఘాల సమాఖ్యవారు, మంత్రిగారు భోజనానికి రావంగీకరించనందున, మిట్టమధ్యాహ్నం, మంత్రిగారికి రిట్జ్‌హోటలులో తేనీటివిందు చేశారు. ఈ విందు సందర్భంలో చేసిన ప్రసంగంలోనే కేంద్రమంత్రి ప్రభుత్వ పారిశ్రామిక విధానం గూర్చి ప్రస్తావించారు. ప్రభుత్వం ముడి పదార్థాల ధరలను అదుపులో పెట్టలేనందునే, తయారైన వస్తువుల ధరలు పెరుగుతున్నా యని సమాఖ్య అధ్యక్షుడు శ్రీ థండారి (బిర్లా సోదరుల ప్రతినిధి) తన స్వాగతోపన్యాసంలో చెప్పినందుకు మంత్రిగారికి కోపంవచ్చింది. ముడిపదార్థాల కొరతకాని, అధికధరలుకాని లేకపోయినా, అధికలాభాపేక్షతోను, స్వార్థపరతతోను వర్తకులు, పారిశ్రామికవేత్తలు ఎలా ధరలను పెంచుతున్నదీ మంత్రివారికి జ్ఞాపకంచేశారు.

లాల్‌బహదూర్‌శాస్త్రిగారు ప్రధాని నెహ్రూకు అత్యంత సన్నిహితుల్లో ఒకరు. సి. బి. గుప్త, యు. పి. కాంగ్రెసు శాసనసభా పార్టీ నాయకుడుగా ఎన్నికకాలేకపోయినట్లయితే, డాక్టర్ సంపూర్ణానంద్ స్థానంలో బహుశా శాస్త్రిగారే ముఖ్యమంత్రి అయివుండేవారు. ఆయన వామనాకారంతో ఆయన కలుపబడిని పోల్చడం పార



కాటవుతుందని చాలామంది అనుభవ పూర్వకంగా గుర్తించారు.

వాణిజ్యసంఘాల సమాఖ్య విందులో ఆయన చేసిన ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు ఆశాజనకమైన మాటలు పెద్దగా కనబడలేదుకాని గత పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం ఏ పరిశ్రమను ఆంధ్రప్రదేశ్‌లో స్థాపించలేదని అంగీకరించారు. భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం తప్పకుండా ఈ రాష్ట్రంలోనే ఏర్పడుతుందని ఆయన హామీ ఇవ్వలేకపోవడం ఇక్కడ ప్రభుత్వ వర్గాలలోను, వాణిజ్య వర్గాలలోను ఆశాభంగాన్ని కలిగించింది. ఆయన మద్రాసునుంచి యిక్కడికి వచ్చిన విమానంలో ఈ కర్మాగార స్థాపనకు అనువైన స్థలం నిర్ణయించేటందుకు నియమింపబడిన నిపుణుల సంఘం హైదరాబాదు

—కొరవ 12వ పేజీలో

## వ్యాఖ్యారహితంగా—

# ఏ. సి. - అల్లూరి వివాదం

### అల్లూరి

"శ్రీ సుబ్బారెడ్డినిచూచి జాలిపడుతున్నాను. ఆయన పుత్రగాత్రుడు. నా ప్రసంగాలలోగాని, ప్రకటనలలోగాని, నేను ఎక్కడా ఆయన పేరు యెత్తలేదు. బాధ్యతగల కొన్నిపత్రికలలో నామీద కొన్ని తీవ్రమైన ఆరోపణలు వచ్చినవి. సహజంగానే నేను వాటిని ఖండించాను. దానితో శ్రీ సుబ్బారెడ్డికి కోపంవచ్చి 1952 నుండి నా ఆస్తులను, నా కుటుంబసభ్యుల ఆస్తులను వెల్లడించాలని సవాల్ చేశారు. ఆ సవాలును నేను స్వీకరిస్తున్నాను. నిష్పాక్షికమైన అధికారుల యెదుట మా ఆస్తివివరాలు వుంచుటకు సిద్ధంగావున్నాను. అయితే యిదే కాలంలో శ్రీ సుబ్బారెడ్డి తనతో సహా తన పరివారం ఆస్తివివరాలను బహిర్గతం చేయ వలసివుంటుంది. ఈ ఆరోపణలు రుజువుచేయలేని పక్షంలో రాగల పరిణామాలను యెదుర్కొనడానికిగూడా శ్రీ సుబ్బారెడ్డి సిద్ధంగా వుండాలి."

(గత 31 తేది హైదరాబాదు పత్రికా విలేఖరులతో శ్రీ అల్లూరి)

### సుబ్బారెడ్డి

"నన్నుగురించి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు జాలిపడనవసరంలేదు. మంత్రిపదవిని పోగొట్టుకున్నందుకు నేను విచారించడంలేదు. అందువల్ల నేను పుత్రగాత్రుణ్ణి కావడమనే ప్రశ్నేలేదు. కాంగ్రెస్‌లోచేరిన తర్వాత నేను మా స్వయిఎకరాల మాగాణిభూమిని అమ్మివేశాను. మాతండ్రి నాకిచ్చిన ఆస్తిలో

—కొరవ 7వ పేజీలో

THE BRIDE-GROOM

that

LOOKS BRIGHT

with

All wool Mititex Suiting

All wool Wimco Suiting

All wool Castles Suiting

* * *

RAYAVARAPU SANKARIAH & SONS

CLOTH MERCHANTS


TRUNK ROAD — NELLORE

(Telephone 138)

ALL STAMPED GOODS PLEASE.

# ఇతర జిల్లాలు

★ నరసారావుపేటలో అభినవ తిక్కన షష్టిపూర్తి
★ తిరుపతిలో నేత్రదాత మోదీకి పౌరసన్మానం
★ చిత్తూరు, కర్నూలు మునిసిపాలిటీల గొడవ
★ గుంటూరుజిల్లాలో బస్సుల జాతీయకరణం



జగత్ప్రసిద్ధి చెందిన ఒంగోలు కోడె

## 'అభినవ తిక్కన' 60 వ జన్మదినం

'అభినవ తిక్కన' శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారి 60 వ జన్మదినోత్సవం, గుంటూరుజిల్లా నర్సారావుపేటలో గత 25 తేది వైభవోపేతంగా జరిగింది. ఆనాటిపుదయం జరిగిన సభకు "త్రివేణి" పత్రిక సంపాదకులు శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావు, సాయంత్రం స్థానిక మునిసిపల్ హైస్కూలులో జరిగిన సన్మానసభకు శ్రీ కాటూరు వెంకటేశ్వరరావు వరుసగా అధ్యక్షత వహించారు. శ్రీ సీతారామమూర్తిగారి పాండితీప్రకర్షను ప్రశంసిస్తూ అనేకమంది కవులు పద్యాలు చదివారు. వారి భాషాసేవనుగ్గడిస్తూ కల్లూరి సోదరకవులు, శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి ప్రభృతులు పుపన్యసించారు.

శ్రీ సీతారామమూర్తి చౌదరిగారికి యీ సందర్భంలో ఆహ్వానసంఘంవారు రు 821 లను, నూతన వస్త్రములనిచ్చి సత్కరించారు.

సన్మానానికి కృతజ్ఞత తెలుపుచూ శ్రీ సీతారామమూర్తిగారు, తనకు జరిగిన సన్మానం ఆంధ్రసరస్వతికి చెందాలనిచెప్తూ, సంఘంలోవచ్చే మార్పులు కవిత్వంలో ప్రతిబింబించాలనీ, మానవసంక్షేమాన్ని కాంక్షిస్తూ రచనలు సాగాలని పుద్ఘాటించారు. తన రచనలలో అనుసరించిన రీతులను వివరించారు. తనను 'అభినవ తిక్కన' అని పిలవడం సముంజసంగాలేదని, ఆ బిరుదును వదలిపేసి తానే 'తెలుగులెంక' అనే బిరుదును పెట్టుకున్నాననిచెప్తూ యికపైన తనకావిధంగా పిలువాలని కోరారు. పెద్దల సందేశాలను ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు చదివి వినిపించగా, శ్రీ పి. వి. రమణారెడ్డి వందనసమర్పణం చేశారు.

## డాక్టర్ మోదీగారికి పౌర సన్మానం

సుప్రసిద్ధ నేత్రవైద్యులు డాక్టర్ యం. సి. మోదీగారికి యిటీవల తిరుపతి పురపాలక సంఘంవారు పౌరసన్మానం జరిపారు.

## ముఖ్య వార్తలు

త్వరలో పదవీ విరమణ చేయనున్న శ్రీ చింతామణిదేశముఖ్ స్థానంలో, విశ్వవిద్యాలయ సహాయసంస్థ అధ్యక్షుడుగా, 1949 నుండి ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడుగా వుంటున్న డా॥ వి. యస్. కృష్ణనియమితులైనారు.

★ ★ ★

రాష్ట్ర నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘానికి 1959 నవంబరులో శ్రీ సంజీవరెడ్డి ప్రభుత్వంచే ఉపసంహరింపబడిన గుర్తింపును శ్రీ సంజీవయ్య ప్రభుత్వం పునరుద్ధరించింది. అయితే ప్రభుత్వోద్యోగుల క్రమశిక్షణా నిబంధనలను వుల్లంఘించమని, కోర్టుకేసులను వుపసంహరించగలమనే హామీని ఆసంఘం వద్దనుండి ప్రభుత్వం పొందిందట.

★ ★ ★

శాసనసభ ఫిబ్రవరి సమావేశంలో క్రొత్తపంచాయతీ బిల్లొకటి ప్రవేశపెట్టబడుతుందట. అందులోముఖ్యాంశాలు: (1) రూ. 500 ల లోపు స్మాల్‌కాజ్ కేసుల న్యాయాధికారాన్ని పంచాయతీలకు దఖలు పరచడం, (2) రహస్య ఓటింగుపద్ధతి, (3) అధ్యక్షునిమీద అవిశ్వాస తీర్మానాని కవకాశం కల్పించడం. ఈ వివరాలను పంచాయతీల మంత్రి పుత్తూరులో వెల్లడించారు.

# పశు సంపదకు కొదువలేదు-కాని ఫలితమే తక్కువ

## 145 పథకాలక్రింద పశుసంపదాభివృద్ధికి రాష్ట్రంలో జరుగుతున్న విస్తృత కార్యక్రమం

వెనుకబడ్డ పరిదేశాలని చాలా వున్నవి. కాని యివన్నీ 'వెనుకబడి' వుండటం ప్రకృతి నిష్కారుణ్యతవల్లగాదు. మానవుడి దోషంవల్లనో, లోపంవల్లనో అయివుంటుంది. మన రాష్ట్రంలో ప్రకృతి ప్రసాదించిన ఐశ్వర్యం వుందిగాని దాన్ని శక్తివంతగా వుపయోగించుకోక పోవటంవల్ల అనేకవిషయాలలో వెనుకబడివున్నామని మన లోపాన్ని మనం బాగా గ్రహించాం. ఎవరిలోపం వారు గ్రహించారంటే సగంకార్యం నిర్వహించినట్లే. వ్యవసాయ పద్ధతుల్లోనూ, పరిశ్రమల విషయంలోనూ అవకాశం వున్నంతవరకు యీ లోపాన్ని సర్దుకొని వుత్పత్తి పెంచుకొనే ప్రయత్నం పథకాలక్రింద జరుగుతున్నది. ఇదేమాదిరి మనకున్న పశువులు, గొర్రెలు,

**శ్రీ పిడతల రంగారెడ్డి**
(పశుపాలికా శాఖామంత్రి)

మేకలు, కోళ్లు మొదలైన వాటివల్లగూడా యితోధిక ఫలితం సాధించటానికి ప్రయత్నం జరుగుతున్నది.

నిజానికి ఆదికాలంనుంచీ మనరాష్ట్రంలో యిలాంటి జంతుసంపద సమృద్ధిగావుంది. కాని వాటి పెంపకంలో సరియైన శ్రద్ధ తీసుకోవటంవల్ల ఆధునిక శాస్త్రీయపద్ధతులు తీసుకోపోవటంవల్ల, వీటివల్ల రావలసిన లాభమంతా పరిపూర్ణంగా రావటంలేదు. ఉదాహరణకి— పశ్చిమదేశాలలోని పశువుల పాల వుత్పత్తి యీరికి మూడునాలుగురెట్ల పైనుంటుంది. ఇక్కడమాత్రం యిందులో మూడోవంతుగూడాలేదు. మన రాష్ట్రంలో మనిషికి సగటున 5½ ఔన్సులు పాలు దొరుకుతున్నవని అంచనా వేశారు. అఖిల భారత వైద్యపరిశోధనసంస్థ నియమించిన బలవర్ధకాహార పరిశోధనసంఘంవారు ఆహారంలో 10 ఔన్సుల పాలైనా వుండాలని సిఫార్సు చేశారు. ఈమాత్రం పుత్పత్తిచేయటం మనకు

—కొరవ 10.వ పేజీలో

డాక్టర్ మోదీగారిసేవలను శ్లాఘిస్తూ సన్మానపత్రాన్ని పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పి. మునిరెడ్డిగారు చదివి శ్రీ మోదీగారికి సమర్పించారు.

డాక్టర్ మోదీగారు డిసెంబరు నెల మొదటి తేదినుండి 15 తేదివరకు తిరుపతిలో నేత్రచికిత్స శిబిరంనిర్వహించిన సందర్భాన్ని పురస్కరించుకొని యీ పౌరసన్మానం జరిగింది. కదపటిరోజున డాక్టర్ మోదీగారి గౌరవార్థం బ్రహ్మాండమైన తేనీటివిందు, సభ ఏర్పాటు చెయ్యబడినవి. సభకు స్థానిక శాసనసభ్యులు శ్రీ ఆర్. మాధమునిరెడ్డి అధ్యక్షత వహించారు.


## చిత్తూరు మునిసిపాలిటీకి మరలా "షోకాజ్" నోటీసు

చిత్తూరు మునిసిపల్ కౌన్సిలు యింతకుపూర్వం కొన్ని చట్టవ్యతిరేక పనులు చేసిందనే ఆరోపణలతో, కౌన్సిలును ఎందుకు రద్దుచేయరాదో సంజాయిషీ యివ్వవలసిందిగా కోరుతూ ప్రభుత్వం మరలా షోకాజ్ నోటీసు ప్రభుత్వం తీసుకొచ్చింది.

—కొరవ 9వ పేజీలో


# హొటల్ గోకుల బృందావన్

కాఫీ - భోజన - వసతి గృహము
బృందావనము—నెల్లూరు



ఆధునిక సౌకర్యాలతో గదులు, కారులు - బండ్లు నిలుపుటకు చోటు, మనోజ్ఞవాతావరణం, మర్యాదతోగూడిన ఆదరణ. తగ్గింపురేట్లతో షడ్రసోపేతమైన భోజనం - 30 టిక్కెట్ల పుస్తకం రూ. 17/- . 60 టిక్కెట్ల పుస్తకం రూ. 33/-

★ ★ ★ ★ ★ ★

గుండాల బాలకృష్ణారెడ్డి.

